# మేఘాపహార్యం

మాలతీచందూర్

ఆ వూర్లో వర్షపుచుక్క పడి మూడేళ్లయింది. బస్తీకాక-పల్లెకాక మధ్యస్తంగావున్న వూరు అది. తాలూకా కేంద్రం ఆ వూరు. ఈ రోజుల్లో తాలూకాలని మండలా లు అంటున్నారు కాబోలు. అది ఆ మండలానికి ముఖ్యమైన వూరు. ఇండియాలో చాలాచోట్ల, చాలావూ ళ్లలో వర్షం పడటంలేదు. రాజస్థాన్‌లో నాలుగేళ్లుగా వర్షాలు లేవు. తమిళనాడులో మూడేళ్లుగా సరైన వర్షాలు లేవు. అనావృష్టి వాతావరణంలో సర్వసహజమైపోయిన ఈ రోజుల్లో ఒక మండలంలోని, ఒకవూళ్లో మూడేళ్లుగా వర్షం పడకపోవటం ఆశ్చర్యకరమైన సంగతి కాదా.

నిజమే! ఆ వూళ్లోవాళ్లు జపాలు చేయించారు. యజ్ఞం చేశారు. అమృతవర్షిణిరాగాన్ని నూట ఎనిమిది సార్లు పాడించారు. తడిబట్టల్తో సుల్చుని నలభైఎనిమిది గంటలు ఒక విద్వాంసుడు ఆగకుండా ఫిడేలు వాయించాడు. కప్పలకి పెళ్లిళ్లు చేశారు. కప్పలకి పెళ్లి చెయ్యటానికి ఆ వూరివాళ్లు చాలా ప్రయాస పడవల సివచ్చింది. నూతుల్లో నీళ్లు లేవు. బోరింగ్ పంపుల్లో బొట్లుబొట్లుగా తప్ప నీళ్లు రావటంలేదు. మున్సిపాలిటీ నీళ్లు ఎప్పుడో ఆగిపోయాయి. 'తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు—' అని సుమతీ శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. అయితే ఆ వూళ్లో చెరువులు ఏనాడో ఎండిపోయాయి. ఆ చెరువుల్లో ఆకు కూరలు పండించుకుంటున్నారు. అక్కడ బురద కూడా లేకపోవటంచేత, కప్పలని పక్క రాష్ట్రం నుంచి నీళ్ల కుండల్లో పెట్టి తీసుకొచ్చి—బాజాభజంత్రీల్తో పెళ్లి చెయ్యాల్సివచ్చింది. కప్పలకి వైభవంగా పెళ్లి చేసినా, వరుణదేముడు మటుకు ఆ వూరి వాళ్లని కరుణించలే దు.

వర్షం ఎప్పుడొస్తుంది? తాగటానికి నీళ్లు ఎలా వస్తాయి? ఎన్నాళ్లు టాంకర్లతో పక్క రాష్ట్రం నుంచి నీళ్లు తెచ్చుకోవాలి? అన్న ప్రశ్నలు ఆ వూరి వారిని తెగ బాధిస్తున్నాయి. ఇల్లూవాకిలీ, పొలంపుట్రా వున్న ఒక మాదిరి ధనవంతులు, ప్రభుత్వ ఆఫీసులు, హైస్కూళ్లు, మునసబుకోర్టు యిత్యాది అన్ని హంగులూగల ఆ వూరిని వదిలిపెట్టి వలస వెళ్లటం ఎలా సాధ్యం? జపతపాలూ, పూజలూ, జాతర్లూ, కప్పల పెళ్లిళ్లు అన్నీ విఫలమైపోయి, ఆ వూరివాళ్లు నిరాశా నిస్పృహల్తో మునిగివున్న రోజుల్లో-కాస్త మబ్బు పట్టినట్టుగా అనిపించింది. ఆకాశం మబ్బుమబ్బుగా వుండి, నల్లగావున్న మబ్బులు ఆకాశంలో పరుగులు పెడుతుంటే, ఆ మేఘాలవంక ఒక వర్షపుచుక్క పడదా అని, ఆశగా కళ్లకు చేతులు అడ్డుపెట్టుకుని పైకి చూడటం అలవాటయింది ఆ వూరి వారికి. ముఖ్యంగా సాయంత్రాలవేళ కాస్త మబ్బు పడితేచాలు. చిన్నాపెద్దా అంతా వీధుల్లోకి వచ్చి, ఆకాశంవైపు చకోరాల్లా చూస్తూండేవారు. అలా చూస్తున్నపుడే ఎగిరే విమానాలు వాళ్ల కంటబడ్డాయి. మొదటిరోజున ఈ విమానాలని వారంతగా గమనించలేదు. రెండోరోజు కూడా కాస్త మబ్బువచ్చేసరికి, మబ్బుల్తోపాటు విమానాలు కూడా తిరగడం ప్రారంభించాయి.

"రెండు విమానాలూ ఒకేసారి తిరుగుతున్నాయే మిటి?" అడిగాడు క్లబ్‌లో రమ్మీ ఆడుతున్న చలపతి రావు.

"ఏమో! ఎవరైనా విమానం నడపడం నేర్చుకుంటు న్నారేమో!" అన్నాడు సాంబమూర్తి. అతనికి రమ్మీ ఆడుతున్నపుడు ఎవరైనా మాట్లాడితే కోపం వస్తుంది.


"ఇదేం కారు డ్రైవింగ్ అనుకుంటున్నావా? 'యల్'బో ర్డు పెట్టుకుని రోడ్డుమీద వాళ్లని చంపటానికి?" అడిగాడు చలపతిరావు కోపంగా. అతను అడ్వకేటు—సాంబమూర్తి యిన్స్యూరెన్స్ ఏజంటు. సాంబమూర్తి దృష్టి ఎప్పుడూ ప్రమాదాలమీద, యిన్స్యూరెన్స్ వారు చెల్లించే పాలసీ క్లయిమ్‌మీదా వుంటుంది.

"టెస్ట్ ఫ్లయిట్ ఏమోనని అన్నాను."

"జన సమ్మర్దంవున్న వూళ్లమీద టెస్ట్‌ఫ్లయిట్స్ వుండవు" అన్నాడు చలపతిరావు జడ్జిమెంట్ చెపుతు న్నట్లు.

వారంరోజులు ప్రతి సాయంత్రం ఆకాశంలో అక్కడా అక్కడా నల్లమబ్బులు కనిపించడం సరిగ్గా ఆ టైములోనే మబ్బుల పైకి ఎత్తుగా విమానాలు ఎగురుకుంటూ ఆ వూరు చుట్టూ ప్రదక్షణాలు చెయ్యటం అలవాటయింది. వూళ్లో పిల్లలు విమానాల్లో పాసింజర్స్ వున్నారని, పైలెట్స్ కిందకు చూస్తున్నారనీ, ఎర్రరుమాళ్లు నల్లరుమాళ్ళు వూపుతూ కూడా వుండేవారు.

"నా ఎర్రరుమాలు చూసి విమానం కిందగా





ఎక్కడ తడిసిపోతాయేనని గడగడలాడిపోయాను'' అంది ఆ రాత్రి చలపతిరావు భార్య అన్నం వడ్డిస్తూ.

''ఉరుములా? వురుములెక్కడొచ్చాయి? కాస్త మబ్బే సిందంతే...'' అన్నాడు చలపతిరావు.

''పేకాటలో కూచుంటే పిడుగులు పడ్డా మీకు విని పించదు...'' అంది వర్ధనమ్మ నందు దొరికిందికదా అని ఒక చురక అంటిస్తూ.

''అవి వురుములు కాదు నాన్నా. విమానాలు రోజూ వస్తున్నాయిగా...'' అంది రేఖ.

''ఏమండీ విమానాల్లో మంచినీళ్లు చేరుస్తున్నారట గా...?'' అడిగింది వర్ధనమ్మ.

''ఎవరు చెప్పారు?''

''మీనాక్షమ్మగారి కోడలు. ఓడల్లో మంచినీళ్లు తీసుకు రావటం కంటే—విమానాల్లో నీళ్లు చేరవెయ్యడం చవకట. అందుకని రోజూ సాయంత్రం విమానాల్లో మంచినీళ్లు ఒరిస్సా నుంచి పంపుతున్నారట...''

''ఎవరు చెప్పారు? అని చలపతిరావు అడగలేదు.

ఎగిరింది—'' అంది పరిమళ.


''అందుకే కాబోలు ఎర్రకండువా, ఎర్రవరికిణీ, జాకెట్టూ కూడా వేసుకున్నావ్. యికనేం—మీ దొడ్డివాకిట్లో విమానం దింపి, పైలెట్ నిన్ను ఎత్తుకుపోతాడులే...'' అంది రేఖ అల్లరిగా.


''నీకన్నీ వేళాకోళాలే. నేను కావాలని ఎర్రబట్టలు కట్టుకోలేదు...''

''మరెందుకో...?''

''ఎప్పుడూ వేసుకున్నట్లే ఈ రోజూ వేసుకున్నాను.'' అని నంజాయిషీ చెప్పుకున్నా పరిమళకి మనసులో ఎక్కడో ఆశగా వుంది. పైలెట్‌ని పెళ్లి చేసుకుంటే, హాయిగా రెక్కలు విచ్చుకున్న పక్షిలా ఎగిరిపోవచ్చు. హుందాగా, తెల్లయూనిఫారమ్‌లో, ఆత్మవిశ్వాసంతో చకచక నడిచివాళ్లే పైలెట్ రాకుమారుడు ఆమె కళ్ల ముందు దోబుచులాడాడు.

''మబ్బులు కమ్ముకుని వురుములు కూడా వచ్చాయి. ఒక్క చుక్క కూడా వానపడలేదు. ఆరేసిన బట్టలు





భార్య తన చీట్లపేక గురించి చురక అంటించిన విషయం కూడా మర్చిపోయాడు.

భోంచెయ్యగానే ముందువాల్లో చాప పరచుకుని, దాని మీద బాసింపీట వేసుకుని, కూచుని, ''బేబీ ఈ నెల పేపర్లన్నీ పట్రా'' అన్నాడు. ఆ నెల మొదటితేదీ నుంచి, ప్రతి పేపరూ మొదటి పేజీ నుంచి, ఆఖరి పేజీ దాకా అక్షరం వదలకుండా చదివాడు. ఇంట్లో కూచున్న ఆడవాళ్లు తనకంటే వార్తలని జాగ్రత్తగా చదువుతున్నారు, అన్న విషయాన్ని మనసులో ఒప్పుకున్నాడు. ఓడలో మంచినీళ్లని మద్రాసుకి తీసుకెళ్లాలన్న ప్రయత్నాలు చేస్తున్నారు—అది నిజమే. విమానంలో మంచినీళ్లు రవాణా చెయ్యాలనే ప్రతిపాదన ఎక్కడా ఎవరూ చేసినట్లులేదు. ఇది కేవలం అభూతకల్పన. ఆ రాత్రి పక్క మీద పడుకున్న చలపతిరావుకి వెంటనే నిద్ర పట్టలేదు. చదువుకోవాలని అనిపించలేదు.

మంచినీళ్లు రవాణా చెయ్యటానికి విమానాలని ఎక్కడా ఏ దేశంలోనూ వుపయోగించరు. ఇంతదాకా

ఎవరూ యిటువంటి పని చెయ్యలేదు. అతని బుర్రలో ఏదో అనుమానం. అతని ప్లీడరు బుర్ర. వూహించుకోగల విషయం మనసులో అస్పష్టంగా తిరగటం మొదలుపెట్టింది. ఆ తరువాత రోజూ సాయంత్రంపూట అతను చిన్నపిల్లల్తోపాటు ఆకాశంలో ప్రదక్షణాలు చేసే రెండు విమానాలని గమనిస్తూవచ్చాడు. మబ్బుమబ్బుగా వున్నపుడే యివి ఎందుకు తిరుగుతున్నాయి? ఒకటి రెండుసార్లు వుదయంపూట కూడా మబ్బుగా వున్నప్పుడు, విమానాలు తిరగటం అతను గమనించాడు.

ఆ వారంలో అతని బావమరిది పక్కపట్నం నుంచి వాళ్ల వూరొచ్చాడు. చలపతిరావు వున్నవూరు యించుమించు రెండు రాష్ట్రాలని కలిపే సరిహద్దులోవుంది.

"ఏమోయ్ మీ వూళ్లో నీటికరువు ఎలా వుంది? రైళ్ల మీద నీళ్లు తెప్పించుకుంటున్నారట..." అడిగాడు వేళాకోళంగా చలపతిరావు.

"ఏం? మీరుమటుకు తక్కువ తిన్నారా? మా వూరికి నీళ్లు తెస్తున్న రైలుని బలవంతాన ఆపి, టాంకర్‌లన్నీ ఖాళీ చేశారుగా..." అన్నాడు బావమరిది.

"మరి తాగటానికి నీళ్లు లేవాయె. మాకు లేని నీళ్లు మీకెందుకివ్వాలి?"

"అదీ నిజమే. ఒరిస్సా నుంచి ఓడలో నీళ్లు తీసుకొస్తే రైలు కంటే చవక అవుతుందని... అలా చెయ్యాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి... కాని..."

"కానీ అని ఆగిపోయావేం?"

"ఆ నీళ్లు ఓడలోంచి టాంకర్లలో ఎక్కించేందుకు చాలా ఖర్చవుతుందట... అది లెక్కగడితే బిందె రూపాయి ఖరీదు అయేట్టుందిట. అందుకని మావాళ్లు కృత్రిమంగా వర్షం కురిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు..." అన్నాడు బావమరిది.

"అంటే?" అడిగాడు చలపతిరావు.

"క్లౌడ్‌సీడింగ్ చేసి, బలవంతాన వర్షాలు కురిపిస్తున్నారు..." అన్నాడు బావమరిది.

చలపతిరావు కెవ్వున కేక వెయ్యబోయి శబ్దం బయటకి రాకుండా ఆవుకున్నాడు. ఆ రాత్రి క్లవుడ్‌సీడింగ్ గురించిన వివరాలన్నీ చదివాడు. తేమగావున్న మబ్బులని, బలవంతాన వర్షం కురిసేటట్లు చెయ్యగల విషయాన్ని క్షుణ్ణంగా చదివాడు. ఆ మూడోరోజు మబ్బుమబ్బుగా వున్నప్పుడు మళ్లీ విమానాలు తమవూరు చుట్టూ ఆకాశంలో ప్రదక్షణ చెయ్యటం గమనించి, ఆ మరునాడే నరానరి తమ రాష్ట్ర రాజధానికి వెళ్లాడు.

పదిహేను రోజుల్లో చలపతిరావు స్వరాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం, పొరుగురాష్ట్రం మీద దావా వేసింది. తమ సరిహద్దుల్లో, తమ స్వరాష్ట్రంలోగల మబ్బులని పొరుగునున్న రాష్ట్రం తమవైపుగా తర్లించుకుపోయి, దొంగతనంగా తమ రాష్ట్రంలో వర్షం కురిపించుకుంటున్నారని.

ఈ కేసు వెయ్యటంచేత మామూలు వూరయిన ఆ వూరికి, మబ్బుల దొంగతనాన్ని కనిపెట్టిన చలపతిరావుకి యావత్ భారతదేశంలోనూ గొప్పప్రాముఖ్యత వచ్చేసింది.


"తమ రాష్ట్రానికి చెందిన మబ్బులపైన కార్బన్‌డయాక్సైడ్ క్రిస్టల్స్ చల్లి, ఆ మబ్బులవల్ల ఫలితం అనగా, తద్వారా పొరుగురాష్ట్రంలో వర్షం కురిపించుకుంటున్నారనీ, ఈ మబ్బులపై రాష్ట్రానికి ఎటువంటి హక్కులేదనీ, అంతేగాక ఈ మబ్బులలో ఏర్పడిన తేమ, భూగోళం నుంచి వచ్చింది కాబట్టి, యిది దురాక్రమణ కిందకు వస్తుందనీ కేసువేశారు, స్వరాష్ట్ర ప్రభుత్వం వారు.


నేరం ఎక్కడ జరిగిందో ఆ రాష్ట్రంలోనే కేసు విచారణ జరగాలని, మబ్బులు ఎవరికి చెందుతాయో ఆ రాష్ట్రంలోనే దీనిని పరిశీలించాలని స్వరాష్ట్రం వారు, తమ రాష్ట్రానికి సంబంధించిన కేసు పొరుగురాష్ట్రంలో విచారణ జరుపుతే అది నిష్పాక్షికంగా వుండబోదని నిందితుడయిన పొరుగురాష్ట్రం వివాదాలు పడటం మొదలుపెట్టారు. ఈ కేసు ఎక్కడ నడపాలి అన్న విషయంపై వివాదాలు మొదలయ్యాయి. తమ రాష్ట్రానికి చెందిన మబ్బుల్ని అపహరించి, పొరుగు రాష్ట్రం కృత్రిమ సాధనతో వర్షం కురిపించకుని, తమ రాష్ట్రంలో అనావృష్టికి కారణం అవుతున్నారు కాబట్టి, తమకి జరుగుతున్న అన్యాయం గురించి నేర విచారణ తమ స్వంత రాష్ట్రంలోనే జరగాలని స్వరాష్ట్రమూ, తమకు పరాయి రాష్ట్రంలో న్యాయం జరగదని ఈ కేసుకు తమ రాష్ట్రంలోనే విచారణ జరగాలని, నేరస్తుడని పిలువబడే, మబ్బులు దొంగిలించిన పొరుగు రాష్ట్ర ప్రభుత్వమూ వాదించింది.


ఈ రెండు రాష్ట్రాలపై హైకోర్టు న్యాయమూర్తులూ ఈ కేసుని పరిశీలించి, దీనిని ఢిల్లీలోని సుప్రీమ్‌కోర్టుకి పంపడం వుత్తమమని, సుప్రీమ్‌కోర్టు ఈ కేసుని పరిశీలించాలని కోరుతూ తమ భారం వొదుల్చుకున్నారు.

ఇటువంటి కేసు ఎక్కడా ఏ దేశంలోనూ రాలేదు. నదీ జలాల వివాదం, రాష్ట్రాల మధ్యగల ఎల్లల తగాదాలు, దేశాలమధ్య సరిహద్దు రేఖల వివాదాలు, సముద్రాజలాల్లో ఎంతదూరం దాకా తాము, చేపలు పట్టుకోవచ్చుననే ఘర్షణలు, ఆఖరికి ఆకాశంలో ఎగిరే విమానాలకి కూడా అంతర్జాతీయ వొప్పందాలూ, నియమాలూ వున్నాయి. వాటిని వుల్లంఘిస్తే హేగ్‌లోని ప్రపంచ న్యాయస్థానం, న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి వున్నాయి. చివరికి స్టార్‌వార్స్ గురించి కూడా వొప్పందాలు కుదుర్చుకోగలిగారు. ఆకాశమండలంలోని సూర్యచంద్రులు, నక్షత్రమండలం, గాలీ, మబ్బులూ ఇవి సర్వమానవాళికీ చెందుతాయి సృష్టిలోని జీవరాసులన్నిటికీ చెందుతాయన్న ప్రకృతి నియమావళికి మానవులంతా కట్టుబడివున్నారు. సూర్యరశ్మి, చంద్రకాంతి, ఇంద్రధనస్సులో ఏడురంగులు, వర్షపాతం, గాలి ఏ ప్రాంతానికి చెందాలి? ఏ దేశానికి చెందాలి అనే ప్రశ్నలు వాటిపై హక్కులు గురించి వివాదాలు యింత వరకు ఎక్కడా రాలేదు.

ఈ విచిత్రమైన కేసుకు ఎలా తీర్పు చెప్పాలి? అన్ని జడ్జిమెంట్స్‌లోలాగా ఫలానతేదీ, ఫలానాకేసు అని లోగడ యిచ్చిన న్యాయనిర్ణయాలని వుదహరించగల అవకాశం న్యాయమూర్తులకు లేకపోయింది. ఒక ప్రాంతంలోని మనుషులు వర్షపుచుక్కలేక మలమలమాడిపోతున్నప్పుడు, పొరుగు రాష్ట్రం తమ పంపుల చెరువులో నీరు లేదని, పొరుగురాష్ట్రపు మబ్బులని తర్లించి, వాటిపై కార్బన్‌డయాక్సైడ్ క్రిస్టల్స్ చల్లి, వర్షం కురిపించారు. ఆ క్రిస్టల్స్ చల్లటానికి మబ్బులపైకి విమానాలని రోజూ పంపారు. వర్షం పడింది. ఇది నిజం. క్లవుడ్‌సీడింగ్ కోసం ఈ పొరుగు రాష్ట్రం ఖర్చుచేసిన డబ్బు, పైదేశాల నుంచి, దీని కోసం ప్రత్యేకంగా శాస్త్రజ్ఞులని రప్పించిన విషయం, వీటన్నిటికీ సాక్ష్యాధారాలు వున్నాయి. నేరస్తుడి నేరం సాక్ష్యాధారాల్తో నిరూపించబడింది. రాష్ట్ర ప్రభుత్వం నేరం చేసిన విషయం అంగీకరించింది. నేరస్తుడు నేరం వొప్పుకున్నాక కూడా, ఏ సెక్షను ప్రకారం, ఎటువంటి శిక్ష విధించాలి—అని








న్యాయమూర్తులు మథనపడసాగారు. అంతర్జాతీయంగా గాని, జాతీయంగాగాని న్యాయస్థానాల్లోకి యిటువంటి కేసు యింతవరకూ రాలేదు. అసలు ఈ మాదిరి కేసు వస్తుందని, రాగల అవకాశం వుందనిగాని ఎవరూ వూహించలేదు.

ఏం చెయ్యాలి? ఎటువంటి శిక్ష విధించాలి? నేరం రుజువయిన తరువాత కూడా శిక్ష వెయ్యకపోయినట్లయితే న్యాయస్థాన ప్రతిష్ఠకు భంగం కలుగుతుంది... పదిరోజుల అనంతరం న్యాయమూర్తులు ప్రకృతిలోగల తులామానం ప్రస్తావిస్తూ, వేదాంతధోరణిలో చరిత్రాత్మకమైన తీర్పు యిచ్చారు.

"మబ్బులని కూడా దొంగిలించగల పరిస్థితికి మానవుడు ఎందుకు చేరుకున్నాడు? ఎలా దిగజారిపోయాడు? ఈ పరిస్థితుల పూర్వాపరాలు మానవ సమాజం, మానవజాతి సింహావ లోకం చేసుకోవలసిన తరుణం ఆసన్నమయింది. అసలు మానవజాతికి ఖండాలు, దేశాలు, రాష్ట్రాలు అని భూమాతను విభజించి సరిహద్దులు ఏర్పరచగల శక్తి, హక్కు రెండూలేవు. సముద్ర జలం, భూమి, వృక్ష సంపద, గాలి, ఆకాశం, సూర్య చంద్రులు యివి మానవునికే పరిమితం కాదు. స్వంతమూకాదు. సృష్టిలోని జీవరాశికి వీటిని అనుభవించగల అర్హత వుందేతప్ప విభజించగల హక్కు లేదు.

"ఈ అనావృష్టికి కారణం ఎవరు? మనిషి. ఈ మనిషి ప్రకృతిని నాశనంచేసి, వర్షాధారం లేకుండా చేసి, యిప్పుడు కృత్రిమంగా వర్షాలు కురిపించాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రయత్నాల్లో మానవుడు అపజయం పొందకతప్పదు. విమానాలు కొని తద్వారా నాలుగు వర్షపు చుక్కలు కురిపించాలన్న ప్రయత్నాలు విరమించుకుని అడవులని, చెట్లని పెంచటం మొదలు పెట్టాలి. పదేళ్లలోపున, ఒక దశలోపున ఈరెండు రాష్ట్రాల మధ్యగల ఖాళీస్థలాల్లో చెట్లు నాటి, వాటిని పెంచి వృద్ధిపరచగల బాధ్యత నేరంచేసిన పొరుగు రాష్ట్రంపైన వుంచుతున్నాము. నేరం చేసిన మనిషికి శిక్ష వేస్తున్నట్లే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి శిక్ష వేస్తున్నాము. పదేళ్లలో ఈ రెండు రాష్ట్రాల మధ్యగల స్థలం అడవులతో, పచ్చని వృక్షాలతో నిండిపోవాలి. ఈ పని ఈ కేసులోని పొరుగు రాష్ట్రం చెయ్యాలి" అని న్యాయమూర్తులు జడ్జిమెంటు యిచ్చారు.




* రానున్న దీపావళికి 'కథల పోటీ'ని నిర్వహించదలచాము. ఆ పోటీకి సంబంధించిన వివరాలు ఇక్కడ ప్రచురిస్తున్నాము.

* పోటీకి వచ్చిన కథల్లో, బాగున్న ఆరు కథలు – ఈ సంచికలో చోటు చేసుకుంటాయి.

## అలా ఎన్నిక కాబడిన ప్రతి కథకు రూ. **500**లు పారితోషికం!!

* ఇది కాకుండా, మరొక రూ 1000/-లు రావడానికి కూడా అందులోని ఒక కథకు అవకాశం వుంది! ఎలా అంటే—

* ఈ ఆరు కథలకు న్యాయనిర్ణేతలు పాఠకులు. ఈ ఆరు కథల్లోనూ తమకు 'బాగా నచ్చిన కథ ఏది?' అన్నది పాఠకులు విపులంగా రెండు పేజీలకు తక్కువ కాకుండా రాయాలి. తమ దృష్టిలో ఆ కథ ఎందుకు ఉత్తమమైనది వివరించాలి. అలా వచ్చిన ఆ వ్యాసాల ద్వారా ఎన్నికైన ఆ కథకు (ఎక్కువమంది ఏ కథను ఎన్నుకుంటారో ఆ కథకు) మరొక

## రూ. **1000** లు బహుమతి!

* అలా వచ్చిన వ్యాసాల్లో ఉత్తమంగా వున్నదనిపించిన వ్యాసానికి **రూ. 116లు** ఆ వ్యాసరచయిత్రికి బహుమానంగా పంపుతాము. ఆ వ్యాసం 'వనిత'లో ప్రచురింపబడుతుంది.

* ఈ కథల పోటీలో పాత, కొత్త రచయిత్రులందరూ పాల్గొనవచ్చు. కథ నిడివి అరఠావు సైజులో 8 పేజీలకు తక్కువ కాకుండా 12 పేజీలకు మించకుండా వుండాలి.

* కథతోపాటు — కథ తమ సొంత కథేనని, ఇదివరకూ ఎక్కడా ఏవిధంగానూ ప్రచురణ (లేదా ప్రసారం) కాలేదనీ, ఏ పత్రికకూ పంపలేదనీ – హామీ పత్రం జత చెయ్యాలి. ఈ పత్రం లేని కథలు – పరిశీలింపబడవు.

* కథ పేజీకి ఒకవైపునే శుభ్రంగా అక్షరాలు తెలిసేలా రాయాలి. కథపైన, హామీ పత్రం మీదా రెండు చోట్లా రచయిత్రి పేరు, పూర్తి చిరునామా వుండాలి. 'కలం పేరు' పెట్టుకున్న వారైతే ఆ విషయం విడిగా వివరించాలి. కథతోపాటు, తగినన్ని స్టాంపులు అతికించిన కవరు (తమ చిరునామాతో) పంపితే, ఎన్నిక కాని పక్షంలో కథను తిప్పిపంపడానికి వీలుంటుంది.

* పోటీకి ఎన్నిక కాని కథల్లో బాగున్నవాటిని ప్రచురించే హక్కు 'వనిత'దే. ఆ కథలు తర్వాతి సంచికల్లో వస్తాయి.

కథలు — 'దీపావళి కథల పోటీ' పేరిట, వనిత, చందమామ బిల్డింగ్స్, వడపళని, మద్రాసు-600026—చిరునామాకు సెప్టెంబర్ 15లోగా - చేరేలా పంపవలసిందిగా, ఉత్సాహం గల రచయిత్రులందరినీ కోరుతున్నాము.

## చివరితేదీ: సెప్టెంబర్ **15, '88**